# అంతర్జ్వాల

కొర్లవి రామమోహనశాస్త్రి

నేను ఊహించిన దానికన్న బ్రహ్మాండంగానే జరిగింది కాంతారావు పెళ్ళి. ఇట్లా ఒట్లా అనే ఏముంది - సర్వస్వమూ ధనముతో నిండిపోయినవాళ్ళ యింట పెళ్ళిళ్ళెలా జరుగుతాయో ప్రత్యేకించి చెప్పాల్సిందీ లేదు. వధువు తరపున హాజరైన పెద్దలంతా ప్రభుత్వంలో ఉన్నతమైన పదవుల నలంకరించి దేశాన్ని ఏకోరకంగా ఉద్ధరిస్తున్నవాళ్ళే! వీరంతా రావడానికి కారణం, వధువు తండ్రి మాజీ సంస్థానాధీశుడు కావడం. ప్రత్యేకించి రెండుమార్లు తనకు అఫర్ చేయబడిన మంత్రి పదవిని గడ్డిపోచలా తృణీకరించడం! ఆయా కారణాలవల్ల కాంతారావు పెళ్ళి ఈ మధ్య కాలంలో పరిసర ప్రాంతాల్లో ఎక్కడా జరగనంత ఘనంగా జరిగిందని చెప్పటం అతిశయోక్తి ఎంత మాత్రం కాదు.

మానవుడుగా పుట్టి తనకు నిర్దేశింపబడిన అతి సాధారణమైన వైవాహికధర్మ నిర్వహణకు పూనుకునే పనికు యింత ఆడంబరం కూడదనుకునే నేను. కాంతారావుకి అంతరంగిక స్నేహితుడుగా ఆ పెళ్ళికి హాజరుకాక తప్పలేదు. ఆ వైభవాన్ని కళ్ళార చూసి నిట్టూర్చకా తప్పలేదు ఒక వ్యక్తిని. పదిమంది కలసి అధర్మాన్నికూడా ధర్మమని ఒప్పించగలిగిన ఈ రోజుల్లో, ఒక్కడు పదిమంది చేస్తున్న ఉసాధి కార్యాన్ని విమర్శించటం మూర్ఖత్వమే అవుతుంది.

కాంతారావు-నాకు కాలేజీలో పరిచయమయ్యేడు. నిజానికి కాంతారావు లాంటి కోటీశ్వరుడి కొడుక్కి నాలాంటి స్నేహం ఏర్పడటం అసహజమే. కాని అది సహజంగా రూపొందిందీ అంటే ప్రేమకిలాగే స్నేహానికికూడా అంతస్తులతో, హోదాలతో నిమిత్తం లేదని ఋజువవుతోంది.

ఇంతకీ చెప్పొచ్చే దేమంటే, ఇంత ఘనంగా జరిగిన నా ఆప్తమిత్రుడు కాంతారావు పెళ్ళికి కృష్ణవేణి రాలేదు.

రవి తూర్పున అస్తమించాడంటే కలిగేవంత ఆశ్చర్యం కలిగింది నాకు ఆమె పెళ్ళి పందిట్లో కనపడకపోయేసరికి.

ప్రతిక్షణం నా కళ్ళు నలువైపులా పరిశీలిస్తూనే వున్నాయి. కాని నిరాశే ప్రతిఫలమైంది. ఎప్పటికప్పుడు ఈసారి తప్పకుండా కృష్ణవేణి తటిల్లతలా, సీతాకోక చిలుకలా, మృదు మధురంగా మాట్లాడే రామచిలుకలా కనిపిస్తుందనే అనిపించేది. ఎందుకో చెప్పలేనుగాని ఆమె లోటు ఎలాంటిదో నా కర్థమౌతూనేవుంది. కృష్ణవేణి సాన్నిధ్యంలో ఆ పరిపూర్ణతవుండి ఆనందం వుంది కాలక్షేపం వుండి.

కారణాలేవైనా ఆమె కాంతారావు పెళ్ళికి రాలేదు.

వస్తానని కాంతారావు చేతిలో చెయ్యివేసి వాగ్దానం చేసిన కృష్ణవేణి- మాట తప్పడం తెలీని కృష్ణవేణి-రాలేదు.

"కాంతా! కృష్ణవేణి రాలేదురా " అన్నాను. విడిదిలోనే ఏదో పుస్తకం చదువుతోన్న కాంతారావుతో.

"ఛ! నోర్మూయ్ ఆమె రాకుండా వుండదు."



అన్నాడు కాంతారావు నమ్మలేనట్లు చూస్తూ.

'మనం ఇక్కడికి చేరి అప్పుడే రెండుగంటల కాలం గడిచిపోయిందిరా తండ్రీ! మెయిలు వచ్చి వెళ్ళిపోయిందట కూడాను! ఇంతకుముందే స్టేషన్‌కి ఫోన్ చేసి కనుక్కున్నా. ఇంక ఆమె రావటానికి ట్రెయిన్ కూడా లేదు' అన్నాను.

కాంతారావు క్షణం ఆలోచించి బిగిరిగా నవ్వేశాడు.

'ఎందుకు నవ్వుతావ్?' అన్నాను కోపంగా.

"ఏ కొందరికి కృష్ణవేణి స్వభావం తెలీనట్లు మాట్లాడతావేంరా చవటా! ఆమె వచ్చినా ముందు ఇక్కడికి రాదు. సరాసరి నా కాబోయే భార్య ఎలా వుంటుందో తెల్సుకుని నాతో వాదులాడ్డానికి తయారై వస్తుంది బ్రదర్' అన్నాడు కాంతారావు. కుర్చీలోంచి లేచి వెళ్ళి కిటికీవార నిలబడి బైటికి చూస్తూ ఎంత దాచుకున్నా ఓ విషాదరేఖ వాడి వదనంలోంచి కొట్టవచ్చినట్లు తొంగిచూస్తోంది.

భారంగా నిట్టూర్చేను.

నాకు తెలుసు కాంతారావులో కృష్ణవేణి ప్రభావం అంత తేలిగ్గా మారదని. ఆమె లేని లోటు నాకే దుర్భరంగా తయారైనప్పుడు వాడికింకెలా వుండాలి?

ఉన్నట్టుండి కాంతారావు మెల్లిగా తనలో తాను అనుకుంటున్నట్లు "ఒరే మూర్తీ! ఓసారి పెళ్ళి పందిట్లోకి పోయి చూసిరాకూడదూ అనుమానం తీరినట్లు అవుతుంది" అన్నాడు.

'నీ పిచ్చిగాని కాంతా! నీ పెళ్ళికి హాజరవటానికి వచ్చిన మనిషి ముందు అక్కడికెందుకు వెడుతుందిరా! అయినా ఎందుకు చెప్పావో మరి వెళ్తాను...' అంటూ భారంగా అక్కణ్ణుంచి పెళ్ళివారిల్లు చేరేను. ముందే చెప్పేను - నిరాశే ఎదురయిందని. వెంటనే వెళ్ళి ఈ వార్త మా కాంతారావు చెవిలో వెయ్యటానికి మనసొప్పక ఊరుకున్నాను..ప్రశాంతత కోసం

సాయంత్రం ఏడుగంటల సమయం పార్కులోని రేడియోలోంచి వార్తలు వినిపిస్తున్నాయి. సిగరెట్టు కాలుస్తూ ఓ మూలగా బెంచీమీద కూర్చున్నాను. నా కెదురుగా కొద్దిదూరంలో మెర్క్యురీ లైటు తెల్లని వెలుగుల్లో పచ్చగడ్డిమీద కొందరు పిల్లలు కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారు. వాళ్ళల్లో ఓ తెల్లని రెండుజడల పిల్ల నన్నాకర్షించింది. ఆ పిల్లలందర్లోనూ ఎక్కువగా మాట్లాడుతూ ఏదో చిలిపిపని చేసి పక్కవాళ్ళని ఏడిపిస్తూ, ఆనందిస్తున్న ఆ పాపలో నాకు కృష్ణవేణి కనిపించింది.

ఒక్కోసారి నా కనిపిస్తూ వుంటుంది పరిచయాలే విచిత్రంగా వుంటాయని. వాటి పరిణామాలు యిలా వుంటాయి - అని మనం ఊహించలేం. సహించలేని సంఘటనలు పరిచయస్థుల మధ్య జరుగుతూండటం కద్దు. ఆ పరిచయస్థులు ప్రగాఢ స్నేహితులైతే ఆ సంఘటనలు కలిగించే బాధ వర్ణనాతీతమని చాలామంది బహుశ ఒప్పుకుంటారనే నా విశ్వాసం

కాంతారావుకీ నాకూ ప్రథమపరిచయం మామూలుగానే ఏర్పడింది. నా ఆర్థిక యిబ్బందులను గమనించి అతను ఆదుకోవడం ప్రారంభించటంతో అది స్నేహంగా రూపొందింది. నా మకాంను అతని గదికే మార్పించి గాఢంగా మారింది. అతని హృదయ వైశాల్యాన్నీ, నిర్మలత్వాన్నీ ప్రేమించి "ఏమోయ్ కాంతారావ్" అన్న సంబోధన మాని "ఏరా కాంతా!" అని పిలవసాగేను. వాడూ అంతే

కాని కృష్ణవేణితో మా యిరువురికీ ఏర్పడ్డ పరిచయం అసాధారణమని చెప్పక తప్పదు. చాలా అరుదని మాత్రమే నా ఉద్దేశ్యం

ఒకసారి తెలుగు క్లాసులో జరిగిన సంఘటన యిది.

అప్పుడే క్లాసులోకివచ్చి పుస్తకం తెరవబోతున్న లెక్చరర్‌కోసం ఎవరో వచ్చారు. ఆయన క్లాసువదలి వాళ్ళతో దూరంగా వెళ్ళిపోయేరు. క్లాసులో చెణుకులూ, బెణుకులూ స్వేచ్ఛగా సంచరించసాగేయి.

హఠాత్తుగా కాంతారావు పెద్దగొంతుతో "ఆ కథ రాసిన రచయిత్రి ఒట్టి ఫూల్ అని చెప్పక తప్పదు" అన్నాడు.

"కాంతారావ్ మరీ అంత వలర్‌గా మాట్లాడకోయ్ బాగుండదు! అసలు నువ్వు కథని డీప్‌గా

---

ఒక రచయితా ఒక విమర్శకుడూ చర్చించు కుంటూన్నారు. రచయిత అడిగాడు "బాబూ మీకీ ప్రపంచంలో ఏవైనా నచ్చేవి అంటూ వుంటాయా?" అని

"చాలా వుంటాయి" అన్నాడు విమర్శకుడు. రచయిత "ఏ ఒక్కటీ బాగున్నదనటం ఎన్నడూ వినలేదే?" అన్నాడు

"నచ్చుతాయండీ కాని విమర్శకుడు అనే ఆయనలోని గొప్పవాడు బయటికివచ్చి గొంతుపట్టుకుని చెప్పకుండా ఆపేస్తాడు" అన్నాడు పాఠకుడు. — శివం

---

పరిశీలించేవా అని' అని అడ్డుపడ్డాడు అవధాని

కాంతారావు మరీ మగపక్షపాతిలే బ్రదర్ ఉద్రేకం కలిగించకు' అన్నాడు ఆనందరావు. వ్యంగ్యంగా.

'అక్కడికి మీరందరూ నిష్పక్షపాతులైనట్లు ఇంతకీ ఆ కథలోని సావిత్రి మొగుణ్ణి వదిలెయ్యడం తప్పుకాదంటారు. అంతేనా? హుఁ సమాజం ఎంత నీచస్థితికి దిగజారిందిరా తండ్రీ అన్నాడు కాంతారావు అసహనంతో

అవధాని బిగరగా నవ్వేడు.

'నీచస్థితికి దిగజారడమో. ఉన్నతస్థితికి చేరడమో నువ్వు అర్థంచేసుకోలేవు బ్రదర్ ఆడదాని సొమ్మును ఆశించి ప్రేమ నటించి పెళ్ళాడి తరువాత చీటికీ మాటికీ పెళ్ళాన్ని డబ్బుకోసం వేధించే మొగుడు మొగుడుకాదు బ్రదర్ పిశాచం ఎంతైనా సావిత్రి చదువుకున్న వనిత! ఈ అత్యాచారాలను, అత్యాశలను ఎంతకాలమని సహించగలదు చెప్పు! దేనికైనా ఓ హద్దువుంది. అన్నాడు.

"అందాకా దేనికి బ్రదర్! పరోక్ష మువ్వు పెళ్ళయినవాడివని అనుకో! పెద్దజీతం సంపాయిస్తున్నావ్; నీ భార్య కేవలం నువ్వు తెస్తున్న జీతాన్నే ఎక్కువ ప్రేమిస్తూ నిన్నూ, నీ సుఖాన్నీ, నీ ఆత్మశాంతినీ అలక్ష్యంచేస్తే నువ్వేంచేస్తావ్?" అన్నాడు ఆనందరావు.

"వంటనే వాతలేస్తాడు - అంతేనా బ్రదర్!" అన్నాడు విలియమ్స్ మరోమూలనుంచి.

"కరెక్ట్ - మిస్టర్ విలియమ్స్!" అన్నాడు కాంతారావు విలియమ్స్‌ని మెచ్చుకుంటున్నట్లు!

'అప్పుడు అతని కోవకి చెందిన మగమహారాజులంతా కాంతారావుకి ఘనసన్మానం చేస్తారు! విలియమ్స్‌లాంటి హీరోస్ డప్పులు పట్టుకుని ఊరూరా కాంతారావు ప్రతాపాన్ని చాటి ఋణం తీర్చుకుంటారు! ధన్యులవుతారు" అన్నది కృష్ణవేణి బిగరగా ఆమె పక్కనున్న అమ్మాయిలంతా గట్టిగా నవ్వేసి ఊరుకున్నారు.

ఒక్క క్షణం క్లాసంతా నిశ్శబ్దమైపోయింది. అంతవరకూ మౌనంగా వున్న నేను కళ్ళని కృష్ణవేణివైపు మళ్ళించేను. అదే క్షణంలో ఆమె కూడా నావైపు చూసింది.

'మూర్తిగారు మౌనముద్రలో వున్నారేం. పాపం మీ వీరాధివీరుడికి సహకరించండి! పెళ్ళానికి వాతవేసేంత మనుణ్ణి అలా ఒంటరివాణ్ణి చేస్తే ఎలా?" అన్నది కృష్ణవేణి వ్యంగ్యంగా!

నాకు తలకొట్టేసినట్లయింది. అవధానీ, అదిగాగల వాళ్ళంతా బిగరగా విరగబడి నవ్వేరు. కాంతరావు కోపంగా కృష్ణవేణిని చూస్తూ క్లాసులోంచి బైటికి నడిచేడు

"విమర్శకి భయపడి పారిపోయే పిరికివాడివి ఈ రొంపిలో ఎందుకు దిగేవు తండ్రీ?" అన్నది కృష్ణవేణి వెళ్ళిపోతున్న కాంతరావుని చూస్తూ. క్లాసు రూంలో మళ్ళీ నవ్వులు ప్రతిధ్వనించేయి

కృష్ణవేణి ఏదో అనబోయేంతలో మా లెక్చరర్ లోపలికి వచ్చేరు నిశ్శబ్దం ఆవరించింది మామధ్య

ఈ సంఘటన జరిగిన కొద్దిరోజుల అనంతరం ఓ రోజు సాయంత్రం కాంతారావూ నేనూ బీచిలో కూచుంటేండగా కృష్ణవేణి మా దగ్గరికి వచ్చింది

కాంతారావు మొహం ఎక్కడికి తిప్పేసుకున్నాడు. నేను మాత్రం మర్యాదకోసం రాకపోయినా చిరునవ్వు నవ్వేను ఓ మూల నాలో మళ్ళా ఏ టాపిక్ మొదలెట్టి చిత్తు చేస్తుందో అన్న భయం పీకుతూనే వుంది

'మూర్తిగారు పాపం రాని చిరునవ్వు కోసం ఎంత తాపత్రయ పడుతున్నారో!' అంటూ కృష్ణవేణి యిసుకలో చతికిలబడి, గుప్పెట్లోవున్న వేరుసెనగపప్పుల్ని నోట్లో వేసుకుంది.

కాంతారావు ఈ మధ్య నన్ను చూడగానే ప్రవరుడైపోయి తుమ్మల్లో ప్రొద్దుకుంకినట్లు మొహం పెట్టేస్తున్నాడెందుకో మిస్టర్ కాంతారావ్ నేను వరించి వచ్చిన వరూధిన్ని కాదు లేవయ్యా తండ్రీ ఇటు తిరుగు" అన్నది.

నాకు నవ్వొచ్చింది. నవ్వితే మళ్ళీ నా మీదికి ఏం బాణం వదుల్తుందో అని భయపడి నవ్వసంతావ

అపుకున్నాను. కాంతారావు ఇరకాటాన పడ్డాడు. విధిలేక తల తిప్పి ఓసారి ఆమె కళ్ళల్లోకి చూసి తల దించుకున్నాడు.

'కొత్త పెళ్ళి కూతురులా సిగ్గుపడుతున్నావేమిటి " అన్నది కృష్ణవేణి నవ్వుతూ.

ఈ సిగ్గు నిన్ను చూసికాదు. మంచీ - చెడ్డా లేకుండా పదిమందిలోనూ ఇతరులను అవమానించే నీ తత్వాన్ని చూసి" అన్నాడు కాంతారావు తీవ్రంగా.

కృష్ణవేణి చటుక్కున నా వైపు చూసి, "చూశావా మూర్తీ ఇదెక్కడి పిచ్చి. నా తత్వం అలాంటిదైనప్పుడు దాన్ని సిగ్గుపడేట్లు చెయ్యాలి గాని తను సిగ్గుపడటమేమిటి?" అన్నది.

'నీకు సంజాయిషీ యిచ్చుకోవలసిన అవసరం నాకేమీ లేదు!" అన్నాడు కృష్ణవేణిని ఈసడింపుగా చూస్తూ, కాంతారావు.

'ఆ సత్తా నీకు లేదని నాకు బాగా తెలుసు. ఉంటే ఆనాడు కాసులోంచి పారిపోవాల్సిన అవసరం ఏముంది? ఇంతకీ యిప్పుడిక్కడికెందుకొచ్చానో తెలుసా?" అన్నది కృష్ణవేణి

"ఎవరినో ఒకరిని, ఏదో రంగా, ఎప్పుడూ అవమానించడమే పనిగా పెట్టుకున్నవాళ్ళు ఎందుకొస్తారు?" అన్నాడు, చురుగ్గా కాంతారావు.

కృష్ణవేణి మొహం చిట్లించిం... కాంతారావు ఇబ్బొటు ఆమెని బాధపెట్టిందని గ్రహించేను.

క్షణం పాటు కృష్ణవేణి - సాంద్ర గర్వంలో ఛాయ్పుకుంటున్న అరుణారుణ బింబంకేసి చూస్తుండిపోయింది. ఆమె కళ్ల అర్ధ నిమీలితాలయ్యాయి.

'కాంతారావ్ నువ్వు చెట్టంత మనిషివి - ఆకారంలో. కాని ఆలోచన తక్కువ నీలాంటివాడు నన్నర్థం చేసుకుంటాడని నేను ఆశించడంలేదు. ఆ మధ్య ఆ కథనిగురించి నువ్వు లేవదీసిన ప్రశ్నకి ఆ కథా రచయిత్రిగా జవాబివ్వవలసిన బాధ్యత నాకుంది!" అన్నది కృష్ణవేణి.

నా తలమీద పిడుగుపడ్డట్లయింది కాంతారావు నమ్మలేనట్లు ఆమెవంక చూసేడు.

చిత్రంగావుంది అయితే 'పావని' అనే కలం పేరుతో కథలు రాసేది నువ్వేనన్నమాట!" అన్నాడు ఆశ్చర్యం పట్టలేక.

"అవును. ఈ విషయం ఇంతవరకూ ఎవరికీ తెలీదు. దానికేంగాని, సావిత్రి అనే నా హీరోయిన్ భర్తని వదలి వెళ్ళిపోయి స్వతంత్ర జీవనం గడపడం తప్పనేకదూ నువ్వంటావ్? తప్పుకాదని అవధాని చెప్పిన మాటల్ని నువ్వు అంగీకరించలేకపోయేవు నిన్ను అలక్ష్యం చేసిన నీ భార్యని దండించాల మగవాడివి నువ్వు! కాని నా కథలో సావిత్రి స్త్రీ. మగవాడు స్త్రీమీద చూపినంత ప్రతాపం, స్త్రీ మగవాడిమీద చూపించలేదు. బలహీనురాలు, శారీరకంగా! సావిత్రి స్థానంలో మరొక ఆత్మవిశ్వాసంలేని యువతి ఎవరేనా ఉంటే భర్తపెట్టే హింసలకి ఉరిపోసుకు చచ్చివుండేది. కాని నా సావిత్రి అంతటి బలహీనురాలుకాదు. తరతరాలుగా అధికృతతో అరాచకాలుచేసే నిరంకుశుడైన మగవాడితో సమానంగా వ్యక్తిత్వం నిలబెట్టుకోవాలనే తత్వంగలమనిషి. ఇలాంటి యువతి ఆ పరిస్థితుల్లో ఏంచేస్తే బాగుంటుందో నువ్వే నిర్ణయించు. ఒకవేళ యింకా నువ్వు సావిత్రిని అర్థంచేసుకోలేకపోతే " అన్నది కృష్ణవేణి గంభీరంగా.

నోరు మెదపలేకపోయేడు కాంతారావు. రచయిత్రే స్వయంగా వచ్చి సందేహాల్ని తీర్చడానికి ప్రయత్నిస్తున్నందువల్లనో, లేక ఈ మధ్యకాలంలో సావిత్రి పాత్రను అర్థం చేసుకున్నాడో - నాకైతే బోధపడలేదుగాని - జవాబివ్వలేకపోయేడు.

కృష్ణవేణి లేచి నిలబడింది.

"కాంతారావ్ దయచేసి త్వరపడి ఎవరి స్వభావాన్నీ అంచనా వేసుకునేందుకు ప్రయత్నించకు బాగా ఆలోచించి నిర్ణయానికి రావడం మంచిది బూజుపట్టిన పాతకాలపు భావాలనూ, స్థితిగతులనూ పక్కకి నెట్టి సమకాలీన సమస్యాన్ని నిశితంగా పరిశీలించడం అలవాటు చేసుకో నస్తా మూర్తీ!" అంటూ తిరిగి చూడకుండా వెళ్ళిపోయింది - మెరుపులాంటి కృష్ణవేణి

కాంతారావు భారంగా నిట్టూర్చేడు.

'బాధపడుతున్నావట్రా?" అనడిగేను.

"లేదు బ్రదర్ కృష్ణవేణిని అర్థంచేసుకోలేకపోయినందుకు సిగ్గుపడుతున్నాను. మానసికంగా ఈమె ఇంత ఎదిగిన యువతి అన్న విషయం నమ్మశక్యం గాకుండా వుంది!" అన్నాడు ఎటో చూస్తూ కాంతారావు.

ఇద్దరం లేచి నడక సాగించాం.

ఉన్నట్టుండి, "ఒరే మూర్తీ! కృష్ణవేణిని ఈ జీవితంలో అంత తొందరగా మర్చిపోలేనేమో!" అన్నాడు కాంతారావు.

ఆ మాట వెనుక దాగివున్న అభిప్రాయం ఓ పట్టాన నా వూహకి అందలేదు.

* * *

ప్రిన్సిపాల్‌గారి ఆఫీసు రూంలోంచి వస్తున్న కాంతారావు మొహం చూసి ప్రాన్పడిపోయేను. అసలు వీడు నా కాంతారావేనా కాదా అన్న సందేహంకూడా కలిగింది.

ఎదురుగా నిలబడిన నన్ను చూసికూడా చూడనట్టే గేటుదాటి బైటికి వెళ్ళిపోయేడు కాంతారావు.

'ఏం మూర్తీ ఎందుకో మీ ఫ్రెండు షేక్స్పియర్ పోజుపెట్టి జారుకుంటున్నాడేమిటి?" అనడిగింది కృష్ణవేణి, చిరునవ్వుతో.

"అదే నాకూ అర్థం కావడంలేదు." అన్నాను.

'ఏదైనా కాని పని చేసి అక్షింతలు వేయించుకున్నాడేమో " అన్నది కృష్ణవేణి.

నాకు చెడ్డకోపం వచ్చింది. కాని కృష్ణవేణితో వాదించి నెగ్గడం కష్టమని నాకు బాగా తెలుసు. అందుకే జవాబివ్వకుండా కాంతారావు వెంటపడ్డాను. ఆఖరికి వీధిలో వాణ్ణిపట్టుకుని, "ఏం జరిగిందిరా?" అనడిగేను

వాడు నీళ్ళు నిండిన కళ్ళతో నావైపు చూసేడు. ఏదో జరగకూడని విషయమే జరిగిందని నేను శంకించేను.

'ఇంతకీ విషయమేమిటో చెప్పరా, చంపక " అన్నాను.

"ఒరే మూర్తీ! నేను ఎవరికైనా ప్రేమలేఖ రాస్తానంటే నువ్వు నమ్మగలవా?" అనడిగేడు కాంతారావు.

'ఛస్తే నమ్మను! నమ్మలేను ' అన్నాను దృఢంగా.

రాసేనని ప్రిన్సిపాల్ ప్రూవ్ చేస్తున్నాడు " అన్నాడు, కాంతరావు

'ఎలా? అసలు ఆధారం లేకుండా ఎలా ప్రూవ్ చేస్తాడా?' అన్నాను ఆశ్చర్యంగా.

కాంతారావు నిట్టూర్చేడు

"మొన్న షెల్లీ గీతం ఒకటి చదివేను! నా మనస్సుకి ఎంతో నచ్చింది. దానిని తెలుగులోకి అనువదించేను నువ్వూ చదివేవుగా " అన్నాడు.

'అవును లవ్స్ ఫిలాసఫీ కదూ?" అనడిగేను.

"అదే కృష్ణవేణికి చూపించేను. మామూ



లుగా. యథాతథంగా అనువదిస్తే బాగాలేదనీ ఓ ప్రేమలేఖ రూపంలో తయారు చేస్తే బాగుంటుందని సజెస్ట్ చేసింది. అలాగే చేసేను. చేసిన పొరపాటల్లా రాధా' అని సంబోధించడం, క్రింద నా సంతకం చెయ్యడం! దురదృష్టవశాత్తూ ఆ కాగితాలు రాధాబాయి నాకిచ్చిన నోట్సులో పెట్టి మర్చిపోయి రిటర్న్ చేసేను. ఆమె నన్ను అపార్థం చేసుకుని ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేసింది! ఏం చెయ్యమంటావు చెప్పు? రాధాబాయీ నమ్మదు! ప్రిన్సిపాల్ అంతకంటే నమ్మటంలేదు. రేపీ విషయాన్ని కాలేజీ కమిటీ మీటింగులో పెట్టి నా మీద సివియర్ యాక్షన్ తీసుకుంటారని కారాలు మిరియాలు నూరుతున్నారు. బ్రదర్ నా లైఫ్ రూయిన్ అయ్యేలా వుంది" అన్నాడు కాంతారావు

"ఇది నేను రాస్తున్న కథలో ఉత్తరం అండీ పొరపాటున ఆమె నోట్సులో పెట్టేను అని చిన్న కట్ కొడితే బాగుండేదిగా" అన్నాను.

'అదీ అయింది. ఆ కథ తీసుకురా నమ్ముతాను అంటున్నారు బ్రదర్. ఈ అపాయం నుంచి తప్పుకునేందుకు ఇంత తొందర్లో నేను కథను రాయడమెలా నేర్చుకునేది?" అన్నాడు కాంతారావు

'అటువంటప్పుడు నాలాంటి వాళ్ళ సహకారం తీసుకోవాలి గాని పారిపోయి టీవిలోకొచ్చి గోల పెడితే ఏంలాభం. నీ గోలంతా ఈ సముద్ర ఘోషలో కలిసిపోతుంది చిట్టితండ్రీ" అంటూ వచ్చింది కృష్ణవేణి తటిల్లతలా

ఇద్దరం తెల్లబోయి ఆమెవంక చూసేం

"రాధాబాయి నోటివెంట అంతా వినే వచ్చేను. ఈ గుండలో రాధాబాయిని తప్పు పట్టవలసిందేమీలేదు. తన సంసారం చిలికలై పోగా, తనకాళ్ళమీద తను నిలబడాలని తమువుకోవటానికి చేరిందామె. అలాంటప్పుడు ఆమె స్థానికను ఇలాటి ప్రేమ లేఖలు అటంకాలు కావా! అందుకే ఆమె భయపడి ప్రిన్సిపాల్‌ని కలుసుకుంది. భయంలేదోయ్ బావుకా! దీనికి చిన్న పొడి వెయ్యదల్చుకున్నాను" అంటూ కృష్ణవేణి కొన్నికాగితాలు కాంతారావు ఒళ్ళో పడేసింది

ఇది నేను రాసిన కథ. నీ ప్రేమలేఖ చిత్తుప్రతి వుందా నీ దగ్గర?' అనడిగింది మళ్ళీ.

తలూపాడు కాంతారావు

'అయితే ఆ ప్రేమలేఖనీ, ఈ కథనీ కలిపి ఫెయిర్ చెయ్యి. రేపు కాలేజీకి వస్తూనే ప్రిన్సిపాల్ ముఖాన కొట్టి 'ఆ ఉత్తరం ఈ కథలోది సుమా'- అను. చిత్తైపోతారు. ఇంకా అవకుండా నిన్ను ఎందుకు చూపించలేదు? అన్నారా మీరు తెలుగు సాహిత్యంలో ఉద్దండపిండాలు! ఇలాంటి కథలు మీరు చూసి, మమ్మల్ని అసహ్యించుకుంటారేమోనని భయపడ్డాను సార్- అని చేతులు నులిపి నేలచూపులు చూడు. ఆ మాటతో ఆయన నోట్లో బెల్లపుగడ్డ కట్టినట్టే. నువు సేవవుతావ్! బి- కరేజియస్ మై బోయ్ వస్తాను!" అంటూ వచ్చినట్టే మాయమైపోయింది కృష్ణవేణి.

కాంతారావు కళ్ళు కృతజ్ఞతతో వెలిగిపోయేయి.

"ఒరే మూర్తీ అనగూడదుగాని కృష్ణవేణి బుర్ర సూరేకారం లేరా" అన్నాడు. నేను నవ్వే కాను.

మొత్తంమీద కృష్ణవేణి ప్లాను నూటికి నూరుపాళ్ళు విజయవంతమై, కాంతారావు సేవ్ అయ్యాడు. రాధాబాయి అతని నిర్దోషిత్వాన్ని అంగీకరించి క్షమాపణలు కోరుకుంది.

దీనికి కారణం కృష్ణవేణి స్థానిక!

ఆమె మనిషిని ఎంతగా కోపపెట్టాలో అంతగానూ, ఎంత ఆనందింపచెయ్యాలో అంతగానూ చెయ్యగలదు. ఎంత తీవ్రమైన సమస్యనైనా అతి తేలికగా భావిస్తుంది. ఆమె అంతర్యం అంత తేలిగ్గా అర్థమయ్యేదికాదు.

కాంతారావు కృష్ణవేణిపై ప్రేమభావం పెంచుకున్నాడన్న విషయం నాకు చూచాయగా - ఓసారి పిక్నిక్‌కి వెళ్ళిన సందర్భంలో - వాళ్ళ ఏకాంత సంభాషణలో అర్థంచేసుకున్నాను

"చొరవ తీసుకుంటున్నానని ఏమీ అనుకోకు కృష్ణవేణీ" అన్నాడు కాంతారావు.

'అనుకోవడం దేనికి? చెప్పు" అందికృష్ణవేణి గడ్డిపరకలను మునిపళ్ళతో కొరుకుతూ

'మా నాన్న ఈ శెలవుల్లో నాకు పెళ్ళిచేయాలని ప్రయత్నిస్తున్నారు" అన్నాడు కాంతారావు.

'కంగ్రాచ్యులేషన్స్ కాంతారావు "అంది కృష్ణవేణి.

'అంతకన్న మరేమీ అనలేవా?" అనడిగేడు. కాంతారావు వణుకుతూన్న గొంతుతో.

'అనేందుకేముందిగాని యింతకీ వధువు ఎవరో చెప్పేవు గాదు?" అంది కృష్ణవేణి

'ఒక మాజీ సంస్థానాధీశుని ఏకైక పుత్రిక" అన్నాడు కాంతారావు

'అయితే యింకేం ఆ సంస్థానంలో నువ్వొక మకుటంలేని మహారాజు వన్నమాట. ఈ నిరుపేదలు నీకు గుర్తుంటారా చిట్టితండ్రీ! అహ అదికాదు తుమ్మెదలు-పాములుంటాయని కొబోలు సంపంగిపూల దగ్గిరికి వెళ్ళవు" అంటూ కృష్ణవేణి లేచి నిలబడింది

కాంతారావు ఆమె చెయ్యి పట్టుకున్నాడు తన్నుదన గుండెలమీదికి లాక్కుని ఆమె పెదవులను ముద్దుపెట్టుకున్నాడు

'ఈ జీవితంలో నిన్ను మర్చిపోలేను కృష్ణా! కాని నా కొక్కటే విచారం! నీలో ప్రేమా అభిమానం, లేనందుకు నా బాధ ఎలాంటిదో వ్యక్తం చెయ్యలేను. చాలా ధైర్యం చేశాను. ఈ విషయంలో! నీ అధరస్పర్శను, ఈ క్షణికమైన మధురానుభూతినీ జీవితంలో ఎప్పుడైనా బాధామయ క్షణాలలో జ్ఞాపకం తెచ్చుకుని పులకరిస్తాను. క్షమించు" అన్నాడు. తలొంచుకుని, నేల చూపులు చూస్తూ!

కృష్ణవేణి మౌనంగా, విసురుగా వెళ్ళిపోయింది.

కొద్దిదూరంలో చెట్లచాటున వుండి, అనుకోకుండా ఈ దృశ్యాన్ని చూసిన నేను, కాంతారావు చేసిన పనికి వాడి పళ్ళూడి చేతులో పడతాయని ఊహించేను. అలా జరగకపోయేసరికి ఆశ్చర్యంతోపాటు ఆనందంకూడా కలిగింది.

కాంతారావు బతికిపోయేడు.

పరీక్షల చివరిరోజున సాయంత్రం, బీచిలో మళ్ళీ కృష్ణవేణి కలిసింది

'హల్లో కృష్ణవేణీ శుభవార్త" అన్నాడు. కాంతారావు.

'త్వరగా చెప్పు వినాల్సిన శ్రమ ' అన్నది. కృష్ణవేణి.

'నా మారేజి సెటిల్ అయింది. తప్పకుండా వస్తావు కదూ' అన్నాడు కాంతారావు ఎటో చూస్తూ

'రాక నేను మానుకుంటున్నానా ఏమిటి కొంపతీసి అనుకుంటే పొరపడ్డావన్న మాటే తప్పకుండా వస్తాను. మెరుపులా తిరిగి నీ వివాహానికో కొత్త కళ తెస్తాను చూడు' అన్నది కృష్ణవేణి.

'థాంక్స్ కృష్ణవేణీ' అన్నాడు కాంతారావు.

ఆ తరువాత మా మధ్య సంభాషణ అంత ఉత్సాహంగా సాగలేదు. బహుశా కాంతారావు పెళ్ళి ప్రస్తావనే కారణమై ఉంటుందని అనుకున్నాను.

• • •

కాని కృష్ణవేణి రాలేదు.

ఎందుకామె రాలేదు? అన్న విషయం ఓ నెల రోజుల తరువాత - అంటే నెలపుల అనంతరం - స్వగ్రామం నుంచి మళ్ళీ పట్నంలో మా రూంలో నేను అడుగు పెట్టేవరకు గాని అర్థంకాలేదు.

కృష్ణవేణి మా రూం అడ్రసుకి కాంతారావు పేర ఓ ఉత్తరం రాసింది. కాంతారావు ఇంకా రానందువల్ల - మాలో ఆ తేడాలు లేనందువల్ల నిస్సంకోచంగా, నేనా కవరు చించి చదివేను

'డియర్ కాంతారావ్!

నీ పెళ్ళికి రాలేకపోయాను క్షమించు లోకం విభిన్న ప్రవృత్తుల సంగమం అందుకే సన్నజాజికీ, గడ్డిపువ్వుకీ ఒకే రకమైన గౌరవం లభిం

ఓ అమ్మాయి చాలా విచారంగా కనిపించింది.



"ఏం అలావున్నావ్?" అని గుచ్చి గుచ్చి అడిగారు స్నేహితులు

"నన్ను చూడానికని పెళ్ళివాళ్ళు వచ్చారు" అంది ఆపిల్ల

"అయితే సరదాగా వుండాలి గాని ఇదేమిటే?" అన్నారు వాళ్ళు.

"ఇది పద్నాలుగోసారి. మళ్ళీ వారం పదిరోజులదాకా కట్నంతేలేనని తలవాదుకుంటూ మా నాన్న నన్ను తిడుతుంటాడు." అన్నది ఆ అమ్మాయి. —శివం

ఉను. నాకు సముద్ర మంత కన్నీరుంది. కాని అంతే సిప్పత్తిలో ఆస్తిలేదు. ఆశలున్నాయి అవ కాశాలు రావు. అందరూ ఆశపడతారు. ఆశల పెంచుకుని, స్వప్నసౌధాలు నిర్మించుకుంటాం. కాని ఫలితం ? ముందు నేను ఫలితాన్ని దృష్టి వుంచుకుని ఆశలను అణచుకున్నాను. నీలో ... లోపముంది కాంతారావ్ ? అందం వుంది ! అమా యకత్వం ఉంది ! అభిప్రాయం తెల్పుకోకుండా అధరపానంచేసే చిలిపితనం వుంది అన్నిటినీ మించి అపారమైన ఆస్తి వుంది ఇంతకు మించి యువతి కోరుకోవలసిన వేమున్నాయి ? నువ్వు చొరవచేసి వ్యక్తం చేస్తున్నా, నేను చెప్పుకోలేక పోయాను కాంతారావ్! భావి పరిణామాలు భయం కరంగా ఉంటాయేమోనని, నా ఆశలు ఫలించవని భయపడ్డాను. ఈ పెసిమిజం నన్ను నీకు దూరం చేసింది. దురదృష్టవంతురాల్ని. నాలోంచి పెల్లు బికి ప్రవేహించే కన్నీరు నేనే చూసుకుంటాను. ఇతరులెవరూ చూడటం నేను సహించలేను. నా కన్నీరు నేనే తుడుచుకుంటాను. సానుభూతిని ఎవరు చూపించినా భరించలేను. నాలోని జ్వాల నన్నే దహించాలి ! ఇతరులను నేడి తగుల కూడదు. నా దురదృష్టం నన్నే వెంటాడాలి. మరె వరికీ సోకకూడదు. అందుకే రాలేక పోయాను

ఎంతబాధనైనా చిరునవ్వుమాటున దాచుకోగల కృష్ణ వేణి నీ వివాహ వేడుకలమధ్య నిలబడి స్త్రీ సహజ మైన కన్నీరు తుడుచుకోవడం శుభంకాదు కదూ ? మనస్ఫూర్తిగా నీ సౌఖ్యాన్ని కాంక్షించే నీ స్నేహి తురాలు .. కృష్ణవేణి !"

కళ్ళు తుడుచుకున్నాను. వచ్చేటప్పుడు కాంతా రావు నాతో అన్న మాటలు నా చెవుల్లో గింగురు మన్నాయి.

"మూర్తీ ఓడిపోయేను. కన్నవాళ్ళకోసం లోకంకోసం బంధాలు తగిలించుకున్నాను. తర తరాలు తిన్నా తరగని. రెండు కుటుంబాల.ఆస్తికి అధికారినయ్యాను ! సుఖపడగలనా ? ఏమో ముందుగానే కృష్ణవేణి ఒక్కమాట... కాంతా రావ్ ! నీ హృదయంలో కాస్త చోటివ్వగలవా అని వుంటే ఈ బాహ్యాడంబరాలనీ, అనుబంధా లనీ తృణప్రాయంగా విసర్జించి వుండేవాణ్ణి" అన్నాడు, అశ్రువులు తుడుచుకుంటూ

ఈ ఇద్దరి వియోగానికి ఎవరి బాధ్యత ఎంత వరకో నాకు అర్థం కాలేదు. కాదు కాని చివరికి ఒక నిర్ణయానికి మాత్రం వచ్చేను — కృష్ణవేణి రాసిన ఈ వుత్తరాన్ని మా కాంతారావుకి చూపించ కూడదని అంతకన్న నేనేమీ చెయ్యలేను.

చేసేందుకేముంది, విజానికి ?




తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి "మేం ఇప్పుడు కేంద్రంనుంచి ధనవర్షం కోసం ఎదురుచూస్తున్నాం" అన్నారు

సమాధానంగా గౌ॥ ప్రధానమంత్రి "ధన వర్షం చూడాలని ప్రతివాళ్ళకీ వుంటుంది కాని భారతప్రభుత్వందగ్గర అలాంటి మేఘాలు లేవు" అన్నది

పాపం కేంద్రప్రభుత్వంకూడా ధనవర్షం కోసం విదేశాలవంక అప్పుల మబ్బులకోసం ఆశలతో చూడ్డమే సరిపోతోంది ఐనా అవి చేలో మేస్తోంటే దూడలు గట్టునుంటాయా అని కేంద్రంతోపాటే రాష్ట్రాలూ ఆశగా దిగు తున్నాయి.

గాంధీగారూ, నెహ్రూగారూ ఇన్నాళ్ళు తమపేరుల్తో ఓట్లవర్షం కురిపించి ఆదుకుంటూ వచ్చారు ఇప్పుడు స్వర్గంనుంచి కనక వర్షం కురిపిస్తే బాగుండును.

"అయితే .. ఆ వర్షంతో సామాన్యుల చేలు నింపుతారా ? షావుకార్ల చెరువులు నింపుతారుగానీ" అన్నది మళ్ళీభయమే !

* * *

"చీరెలు వుండాలా?వద్దా? అన్న సమస్య మీద కుస్తీజరిగింది అంటే" ఏంచోద్యం?" అంటారు

కాని జరిగింది పెద్దగొడవే జరిగింది!

విమానాల్లో ప్రయాణంచేసేవారి సౌక ర్యాలు చూడ్డంకోసం 'ఎయిర్ హోస్టెస్‌లు' అనే యువతులుంటారు ప్రతి విమానంలో.

భారత విమానసంస్థ "వాళ్ళకి చీరెలు వద్దు" అన్నది! "మరి?"

ఫ్రెంచి డిజైనర్‌ని పిలిపించి కొన్నిలక్షలు ఖర్చుపెట్టి, వాళ్ళకి 'చురీదార్ కమీజ్' తొడగాలి అని నిర్ణయించింది.

అప్పుడు మన కేంద్రప్రభుత్వం మేలుకొని వల్లగాదు చీరేవుండాలి" అన్నది. తగాదా మహావేడిగా సాగింది

అయితే - భారత విమానసంస్థ అధ్యక్షులు జె ఆర్. డి టాటా! ఆయన్ని కాదనటం మాటలా? అందుకని "చీరెలు చురీదార్ కమీజులు రెండూ వాడవచ్చు" అని రాజీ పడ్డారు.

* * *

మనదేశంలో-"నీకు పెళ్ళాలెంతమంది?" అంటే పర్వాలేదు కాని 'మొగుళ్ళెంతమంది?" అంటే మాత్రం పళ్ళురాలిపోవచ్చు ఇక "బ్రతికున్న మొగుళ్ళెంతమంది?" అంటే -

"ఏంచోద్యం ! అనలట్లా ఎవరైనా అంటారా?" అని అనుమానం కాని అన్నారు. అన్నది - ఏ పిచ్చివాడో కాదు ..

తిరుచిరాపల్లి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వారు సీనియర్ ఉద్యోగాలకు అప్లికేషన్లు పెట్టడానికి ఒక దరఖాస్తుఫారం తయారు చేశారు.

అందులో 4 వ కాలంలో —

పురుషుడా? స్త్రీయా ? పెళ్ళయిందా ? ఒంటరివాళ్ళా ?

బ్రతికున్న భార్యలు లేక భర్తలసంఖ్య? (No. of wives / husbands living) అని వుంది ...ఏంచోద్యం? ఏంచోద్యం??

* * *

జనం కరువువాతన పడుతుంటే ఎవరైనా పలకరించడానికి వస్తామంటే వద్దనేవాళ్ళుం టారా?

వున్నారు తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ సి సుబ్రహ్మణ్యంగారు ఇందిరా గాంధీని తమిళనాడు రావద్దన్నారట ! వస్తే ఆ గొప్పతనం డి యం కె కి పోతుందని ఆయన భయం! దానికి ఆయన చెప్పేకారణం ఏమంటే, "అదేమంత పెద్ద కరువుకాదు అక్కడా అక్కడా కాస్తకాస్త యింకా వచ్చ గానే వుంది" అని

* * *